RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 242 | ఆదివారం
ఆగస్టు 24, 2025 | పేజీలు : 4
వెల : రూ.3-00



నా కొడుకు అక్రమాలపై విచారణ చేయండి..!

4లో..

## ఆపన్న హస్తం కోసం
# ఎదురుచూపులు

- చదువుకునే వయసులో పోషణ భారం
- తల్లిదండ్రులు ఇరువురూ లేకపోవడంతో పిల్లల బాధలు
- కురుస్తున్న రేకుల ఇంట్లో నివాసానికి విద్యార్థినులకు ఇక్కట్లు

**వేద న్యూస్, తెలంగాణ బ్యూరో:**

ఈ ఫొటోలో ఓ వృద్ధురాలితో పాటు ఉన్న ఇద్దరు పిల్లలది దీనగాథ. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రం వీరి స్వస్థలం. ఆ ఇరువురు పిల్లలకు తల్లిదండ్రులు లేరు. నానమ్మ ఉంది కానీ, ఆమె వయసురీత్యా ఎలాంటి పనులు చేసే పరిస్థితి లేకపోవడంతో ఆమెను సైతం పోషించాల్సిన పరిస్థితి వారికి ఏర్పడింది. 14 ఏండ్ల లిఖిత, 15 ఏండ్ల నికిత నూతనకల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసిస్తున్నారు. సెలవు రోజుల్లో కూలి నాలీ పనులు చేసుకుంటూ.. వృద్ధురాలైన తమ నానమ్మ ఐలమ్మను

పోషించుకుంటున్నారు. వారికి కనీసం ఉండటానికి పక్కా ఇల్లు లేదు. ఉన రేకుల ఇంట్లో వానాకాలంలో ఇక్కట్లు తప్పడం లేదు. ఇక



ఇంట్లో నిత్యవసర సరుకులు లేని దుస్థితి ఉంది. తమ అనే వాళ్లు ఎవరూ లేకపోవడంతో విద్యార్థినులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. చదువుకునే వయసులోనే స్టూడెంట్స్‌పైన పోషణ భారం పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆపన్నహస్తం అందించేందుకు ఎవరైనా అధికారులు, నాయకులు, ప్రజాసేవకులు ముందుకి రావాలని.. తమకు తోచినంత సాయం చేయాలని పలువురు ఆ విద్యార్థినుల తరఫున కోరుతున్నారు.



## డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోనీ కమలాపూర్, గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ శనివారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం దేశరాజు పల్లి గ్రామంలో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు 45 రోజుల్లోగా బేస్మెంట్ లెవల్ కు వచ్చే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని వారికి సూచించారు. ఎవరైతే అర్హులైన లబ్ధిదారులు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో ప్రారంభించరో వారి పేర్లను తొలగించి అర్హులైన మరొకరికి మంజూరు చేస్తామనీ, ఇంతకుముందే మంజూరై నిర్మాణంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటుగా కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల తహసిల్దార్ సురేష్, హౌసింగ్ డిఇ సిద్ధార్థ నాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సుదీర్ఘ లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహ త్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్‌ఎస్‌ఐ . యూనిట్లుగా మార డంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్‌ఎస్‌ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ సెస్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపో తున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.





## రోడ్లు బాగు చేయాలని విద్యార్థుల ధర్నా

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో రహీంఖానపేట గ్రామంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రహీంఖానపేటలో ధర్నా రోడ్లు బాగు చేయాలి అని మోడల్ స్కూల్ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కేం నాగరాజు మాట్లాడుతూ మండలం లోని రోడ్లు అన్ని కూడా గుంతల మాయంగా మారి రోడ్లు చినుకు పడితే పొలాలను తలపించే విదంగా మారి ఎక్కడ గుంత ఉందొ కూడా తెలియడం లేదు అని అన్నారు. అదేవిదంగా మండలం లోని నారెడ్డిపల్లె, తెనుగువని పల్లె, ఇలా చాలా వరకు చిన్న పల్లల్లో రోడ్లు లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇల్లంతకుంట మండలం లోని పరిసర గ్రామాల నుండి మోడల్ స్కూల్ కి వచ్చే విద్యార్థులు ప్రతి గ్రామంలో గుంతల రోడ్లు ఉన్నాయి అని ఆటో లో రావాలి అంటేనే భయంగా ఉంది అని అనంతారం బిక్క వాగు బ్రిడ్జి, మరియు అనంతారం నుండి రహీంఖాన్ పేట కు వెళ్లే రోడ్డు చాలా పెద్ద గుంతలు పడి ఆటో, బస్ లు వెళ్ళడానికి కూడా ఇబ్బందిగా ఉంది అని బండ్ల రిపేర్ అవుతున్నాయి అని అదేవిదంగా 21-08-2025 రోజున సిరిసిల్ల డిపో కు సంబందించిన బస్ ముందు చక్రాలు ఉరిపోయాయి అని పెద్ద ప్రమాదానికి కారణం రోడ్లు బాగా లేకనే అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయకుంటే రానున్న రోజుల్లో తీవ్ర ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతులకు పంటలపై అవగాహన సదస్సు

**వేద న్యూస్, ఇల్లంతుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతుంట మండలం అనంతగిరి గ్రామంలో మేరా.రేషమ్ మేరా అభిమాన్ (ఎం ఆర్ ఎం ఏ ) ప్రచారం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మైసూర్‌లోని .సి ఎస్ బి-సి ఎస్ ఆర్ టి ఐ శాస్త్రవేత్త-డి డాక్టర్. మల్లికార్జున "క్రిమిసంహారక మరియు పట్టుపురుగు వ్యాధి నిర్వహణ"అనే అంశంపై ప్రసంగించారు. మరియు వ్యాధులను నియంత్రించడానికి.సి ఎస్ బి అభివృద్ధి చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. నాణ్యమైన గూడు కోసం నాణ్యమైన మల్బరీ ఆకు

మిగతా 3వ పేజీలో..

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి



- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఫీజుదీక్ష

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

మిగతా 4వ పేజీలో..

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఫీజు దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ ఫీజు దీక్ష ను

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు




4లో..

వేద న్యూస్

ఆదివారం ఆగస్టు 24, 2025

# రోడ్డు ప్రమాదంలో శేఖర్ మృతి

**వేద న్యూస్, మెట్ పల్లి ప్రతినిధి :**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మ నగర్ నుండి బండలింగపూర్ కి రాత్రి సుమారు 11 గంటల సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ కిందపడి యువకుడు బలి అయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మ నగర్ నుండి బండలింగపూర్ కు ఇసుక అక్రమంగా తరలిస్తున్న సమయంలో మృతుడు నర్ర శేఖర్ (30) సెల్ ఫోన్ చూస్తూ డ్రైవర్ పక్కన నుండి ట్రాలీ పైకి వెళ్తుండగా మృతుని అన్న డ్రైవర్ గా ట్రాక్టర్ ను అతివేగంగా నడపడంతో దొంగల మర్రి వద్ద రోడ్డు కుదుపులకు మృతుడు అదే ట్రాక్టర్ పై నుండి కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని అన్నారు. మృతుని అన్న అక్రమ ఇసుక దందాలు వద్దంటూ రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది.మృతునికి మూడు సంవత్సరాల కూతురు,భార్య గర్భిణీ గా ఉందని సమాచారం.పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

# జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలి

**వేద న్యూస్, చొప్పదండి :**



ఈనెల 24 న చొప్పదండి నియోజకవర్గంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర ఉప్పరమల్యాల నుండి గాంధీనగర్ వరకు 25న శ్రమదానం కార్యక్రమాన్ని చొప్పదండి మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ కోరడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు శాసనసభ్యులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పైన రాబోయే రోజుల్లో చేపట్టే కార్యక్రమాల పైన ప్రజలకు వివరించినట్లు తెలిపారు.

# ఎస్ఆర్ డీజీ విద్యార్థుల క్షేత్ర సందర్శన




**వేద న్యూస్, కరీంనగర్ :**

స్థానిక అశోక్ నగర్ లోని ఎస్ఆర్ డీజీ స్కూల్ విద్యార్థులు వృద్దాశ్రమము మరియు ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి వాటి గురించి తెలుసు కోవడం జరిగినది. ఈ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు కారా?నాగడ్డలోని వృద్ధాశ్రమము సందర్శించి వృద్ధులకు పండ్లు మరియు బ్రెడ్ అందించడం జరిగి%శీ%ది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఎస్ ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్ చార్జ్ శశిధర్ మాట్లాడుతూ పాఠ్యాంశాలలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా చూసి నేర్చు కోవడం జరుగుతుందని ప్రతి సంవత్సరము విద్యార్థుల క్షేత్ర సందర్శన ఉంటుందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ పుస్తకాలలోని విషయాలను దగ్గరగా పరిశీలించడం ద్వారా చదువును ఆసక్తికరంగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జ్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**వేద న్యూస్, కాజీపేట :**



కాజీపేట పట్టణం దర్గా ప్రాంతంలో కుటుంబ కలహాలతో శ్రీలేఖ అను మహిళ ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. చనిపోయిన మహిళ తల్లి చింతకింది లలిత ఫిర్యాదు ఇచ్చిందని తెలిపారు. ఈ పిటిషన్ లో శ్రీలేఖను 2014 సంవత్సరంలో కాజీపేటలోని దర్గాకు చెందిన చాడ శ్రావణ్ కుమార్‌తో వివాహం జరిగిందని, వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. గత కొన్ని రోజులుగా, ఈ దంపతులు కుటుంబ సమస్యలపై గొడవ పడ్డారని, ఈ వివాదాల కారణంగా ఆమె కుమార్తె మనస్తాపం చెందింది శనివారం ఉదయం 5:30 గంటల ప్రాంతంలో ఆమె ఉరి వేసుకుని మరణించిందన్నారు. పొరుగింటి వారు ఇచ్చిన సమాచారంతో నా కుమార్తె ఇంటికి వెళ్లి చూడగా అప్పటికే ఆమె చనిపోయిందని తెలిపారు. కుమార్తె మరణంపై తనకు అనుమానాలు ఉన్నాయని చనిపోయిన మహిళ తల్లి లలిత ఆమె తన పిటిషన్‌లో పేర్కొందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

# ఆకలి తీర్చడం అభినందనీయం

**వేద న్యూస్, సూర్యాపేట:**



అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్‌సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్, ట్రెజరర్ మైలవరపు సతీష్, బెజగం విశ్వనాథ్ ,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, చింత వెంకన్న, కందిబండ సూరయ్య, తల్లాడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

## – బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

**వేద న్యూస్, చొప్పదండి :**



రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విదిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబందించిన ఫ్లెక్సిలు ప్రదర్శించుకోవాలని విద్యుత్ అధికారుల అనుమతులు, డిజె లకు అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఇబ్బందులకు గురి చేస్తూ క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపు కోకుండా దూరం చేసేవిధంగా చేయడాన్ని బిజేపి తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని ఆయన అన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందువులకే ఎందుకని హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువులు ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారికి దూరం చేసే ప్రయత్నంలో భాగమే ఈ ఆంక్షలని, రాబోయే బిజేపి ప్రభుత్వంలో అన్ని జి.ఓ లను రద్దు చేసి స్వేచ్ఛగా హిందువులు పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని ఆయన గుర్తు చేశారు.

# బీజేపీ నిర్లక్ష్యం వల్లే రైతులకు యూరియా కొరత..!

**వేద న్యూస్, రాయికల్ :**



జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో యూరియా కొరత ఏర్పడటానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమే అని జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ షకీర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి కావలసిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో, బీజేపీ ప్రభుత్వం కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే కేటాయించింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇది పూర్తిగా బీజేపీ వైఫల్యం అన్నారు. తెలంగాణ అవసరాలు తెలిసినా పట్టించుకోని బీజేపీ రైతాంగాన్ని నిరాశపరిచింది. ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ, తెలంగాణకు న్యాయం చేయలేదు. రైతులను కష్టాల్లోకి నెట్టిన ఈ నిర్లక్ష్యం కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ఎంపీల పోరాటం – రైతులకు ఉపశమనం కాంగ్రెస్ ఎంపీల నిరంతర పోరాటం, ప్రజా ఒత్తిడి ఫలితంగానే కేంద్రం వెనక్కి తగ్గి రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించక తప్పలేదు. రైతులను నిర్లక్ష్యం చేసిన బీజేపీని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించదని రైతుల కోసం పోరాడిన కాంగ్రెస్ ఎంపీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కారించాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజనుకు వినతి పత్రం ఇచ్చేందుకు మాజీ సర్పంచ్లకు అవకాశం కల్పించాలని మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అక్కనపల్లి కరుణాకర్, అన్నారు. గత ప్రభుత్వంలో అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ అప్పులు చేశామని కానీ ఇప్పటికి బిల్లులు మంజూరు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇచ్చేలా కృషి చేయాలని కోరుతూ మీనాక్షి నటరాజనుకు, వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒకవేళ అరెస్టులు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చిందం రమేష్, ఇల్లందుల శంకరయ్య, గుంటి శంకర్, ల్యాద రమేష్ తదితరులున్నారు.

# జానహిత పాదయాత్రను విజయవంతం చేయండి

**వేద న్యూస్,బోయినిపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తెలిపారు . అలాగే బోయినిపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని తెలిపారు. బోయినిపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల ఉప్పరమల్యాల, నుండి మధురానగర్, వరకు జనహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణులు హాజరైతున్నందున బోయినిపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని కానీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్, నాయకులు కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, బోయిని పరుశురాం,తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**వేద న్యూస్, శాయంపేట:**

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చేసుకోవాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్టపన నుండి నిమార్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు సమన్వయం పాటించాలి అప్రమత్తంగా ఉండాలన్నారు.అలాగే నిమార్జనం జరిగే ప్రదేశాలను ముందుగానే గుర్తించాలి అన్నారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు.గణేష్ మండపాల వద్ద శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని, నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తాము హెచ్చరించారు. అవసరం మేరకు చిన్న స్పీకర్లు పోలీస్ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోలన్నారు. మండపాల అనుమతి తప్ప నిసరిగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి. ట్రాఫిక్ విరుద్ధంగా మండపాలను వేయద్దు అన్నారు. మండపాల వద్ద కరెంట్ డీ డి విద్యుత్ అధికారులు నుండి తప్ప నిసరిగా తీసుకోవాలి అన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా మండపాల దగ్గర చూసుకోవాలి అని ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు.



# రుక్మాపూర్లో రోబోటిక్ శిక్షణ ముగింపు

**వేద న్యూస్, చొప్పదండి :**




చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో శిక్షణ ముగింపు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్స లెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణ కార్యక్రమం శనివారం రోజున కరీంనగర్ జిల్లా టిజిఎస్డబ్లుఆర్ సైనిక్ స్కూల్ బాయ్స్, రుక్మాపూర్ లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు మరియు ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారు. దీనితో పాటు, వారు స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారు. విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సిద్ధాంతాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ ప్రాజెక్టులపై పని చేయడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను మరియు కొత్త ఆవిష్కరణల తత్వాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమం ఎఎండి సిఎస్ఆర్ మద్దతుతో నిర్వహించబడింది. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ "రోబో టిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనా త్మకతను పెంపొందించి, వారి సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఇప్పటివరకు 347 పాఠశాలలు మరియు 56,218 విద్యార్థులు రోబోటిక్స్ శిక్షణ పొందారు. తెలంగాణలో రోబోటిక్స్ విద్యకు మార్గదర్శకం గా నిలుస్తున్న సోహం అకాడమీ విద్యార్థుల అభివృద్ధికి నూతన అవకాశాలను అందిస్తోంది అని తెలిపారు. ఈ పాఠశాలల్లో మొత్తం 60 మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులు, ప్రిన్సిపాల్ కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, శివాని మరియు దినేష్ ట్రైనర్స్, మహే ష్ మెంటర్ టీచర్, సీనియర్ అధ్యాపకులు వి. లింగయ్య, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపివేసిన పనులను పూర్తి చేయాలి

**వేద న్యూస్, వేములవాడ రూరల్:**

వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కొరకై తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మల్లారం అచ్చన్నపేట గ్రామాలను కలుపుతూ మర్రి పెల్లి మీదుగా రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేసిన పనులను పూర్తి చేయాలని అక్కడ ఇండ్లు మరియు భూమి కోల్పోతున్న గ్రామస్తులకు తక్షణమే పరిహారం ఇచ్చి రోడ్డు పనులను ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా చెక్కపల్లి నుండి వట్టెంల వరకు లింకు రోడ్డు పనులను పూర్తి చేయాలని బొల్లారం హనుమాజీపేట లింగంపల్లి మల్లారం జయవరం గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాం పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల వరదలు వచ్చిన ప్రతిసారి పంట భూమి కొట్టుకపోవడం జరుగుతుంది కావున ఇట్టి చెక్ డ్యాములకు రిటర్నింగ్ వాళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారంటీలను పూర్తిస్థాయిలో రూరల్ మండలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని లేనిచో రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శులు తోటా శేఖర్, వనపర్తి పరశురాములు , రూరల్ మండలంలోని గ్రామాల బూత్ అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగ రంగ వైభవంగా గణేశ్ ఆగమన యాత్ర




**వేద న్యూస్, హన్మకొండ:**

గ్రేటర్ వరంగల్‌లో అప్పుడే వినాయక చవితి సందడి మొదలైంది. హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ నుంచి వినాయకుడి కాంపౌండ్ జాగృతి లోటస్ కాలనీ వినాయకుని కాంపౌండ్ వద్దకు.. శనివారం అంగరంగ వైభవంగా యాత్ర జరిగింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆగమన యాత్ర ప్రారంభోత్సవం జరిగింది. దీనికి జాగృతి కాలనీ నయీమ్ నగర్ లోటస్ కాలనీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంచులు విజయకుమార్, కార్యదర్శి బింగి సతీష్ , లోటస్ కాలనీ, జాగృతి కాలనీ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు కర్ర రాజా మల్లారెడ్డి , దోనకొండ రమణారెడ్డి, గుజ్జుల రమణారెడ్డి , కర్ర రమణారెడ్డి , మాధవ రెడ్డి తదితర ప్రముఖులు, కాలనీవాసులందరూ ప్రత్యేకంగా పాల్గొన్నారు. మహిళలు ఆడి పాడుతూ స్వాగతం పలికారు. చిన్నారులు కూడా కోలాటాలతో ఆడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# సత్య సాయి సేవా సమితి సాంస్కృతిక కార్యక్రమాలు

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**

శ్రీ సత్య సాయి సేవ సమితి జమ్మికుంట వారి ఆధ్వర్యంలో మర్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం సేవా సమితి ఆధ్వర్యంలో వైద్యులు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల మందులు అందించారు. చిన్ననాటి నుండే ఆరోగ్య నియమాలు ఏ విధంగా అలవర్చుకోవాలో వివరించారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని, అందుకే పిల్లలకు పలు రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ఆవరణలో సుమారు 50 రకాల పండ్ల మొక్కలు విద్యార్థులతో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# డీజే నిర్వాహకుల బైండోవర్

**వేద న్యూస్, రామడుగు :**

రాబోయే వినాయక చవితి పండుగ ఉత్చవాలను పురస్కరించుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో బాగంగా వినాయకుని మంటపాల వద్ద అలాగే ఊరెగింపులో ఈ సమయంలో డీజేలను వాడవద్దని ముందస్తుగా మండలంలోని డీజే నిర్వాహకులను శనివారం తహశీల్దార్ ముందు పలువురిని బైండోవర్ చేసినట్టు స్థానిక ఎస్ఐ రాజు విలేకరులకు తెలిపారు. ఇట్టి నిబందనలు ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు



**వేద న్యూస్ మెట్ పల్లి ప్రతినిధి:**

సమాజ శాంతి భద్రతల దృష్యా మెట్ పల్లి పట్టణంలో నేరలా నియంత్రణకు తోడ్పాడే విదంగా, మెట్ పల్లి ప్రాంత ప్రజల రక్షణ ద్యేయంగా పట్టణంలోని ముఖ్య కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరేం, గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బాలు, తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వేముల చిరంజీవి, ఉపాధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాదుల్లా, కోశాధికారి రోమాల తిరుపతి,సభ్యులు రెడ్డవేణి తిరుపతి, దుంపటి శ్రీనివాస్, బుర్ర శివ, మజీద్, సంపత్, పాల్గొన్నారు.

# రైతులకు పంటలపై అవగాహన సదస్సు

ప్రభావంపై డాక్టర్ రాఘవేందర్ చర్చించారు. ఇల్లంతుకుంట మండలం ఏ ఓ. సురేష్ రెడ్డి, సెరికల్చర్‌ను ఇతర వ్యవసాయ పంటలతో పోల్చి చూస్తే అధిక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. సిరిసిల్ల జిల్లా ఏఎస్ ఓ.జగన్,అర్చన, అధికారులతో చురుకుగా సంభాషించి పట్టుపురుగుల పెంపకం కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మరియు సెరికల్చర్ వ్యవసాయ సమాజానికి అవకాశాలను కల్పించినందుకు సెంట్రల్ సిల్క్ బోర్డు మరియు సెరికల్చర్ విభాగానికి రైతులు తమ కృతజ్ఞతలు తెలిపారు.



వేద న్యూస్

ఆదివారం ఆగస్టు 24, 2025

# కాంగ్రెస్ మాటలతో కాలం వెళ్లదీస్తుంది

**వేద న్యూస్,శాయంపేట:**




శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల డిప్యూటీ తహసిల్దార్ జి ప్రభావతి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాల్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరు అయ్యి వారు మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రంనుండి ఆత్మకూరు కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గతంలో కొత్త రోడ్డు నిర్మాణంనానీకై రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాలువలను చెడగొట్టి ఇప్పటివరకు కాలువలు నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో వ్యాధులు ప్రబలిలే అవకాశం ఉంది అన్నారు.కనక వెంటనే నిర్మాణం చేపట్టాలని అన్నారు .గత ప్రభుత్వం ధరణి ద్వారా పరిష్కారం చేయలేని భూ సమస్యలను కొత్తగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాలలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విడ్డూరమని ,గ్రామాలలో కోతులు, కుక్కలు ద్వారా బడికి వెళ్లే విద్యార్థులపై వృద్ధులపై యువకులపై దాడి చేయడం ద్వారా రోజుకు ఎంతోమంది గాయపడుతున్నారని కోతులను, కుక్కలను జంతు సంరక్షణశాలకు పంపియాలని అన్నారు .అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి ఇరవై నెలలు దాటినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంట పడింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే కాలాన్ని వెల్లదీస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడేపాక స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బత్తుల రవి, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్, మండల కోశాధికారి కుక్కల మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, పైడిమల్ల సుధాకర్, మంద మధు, కన్నెబోయిన రమేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉన్నత చదువుల కోసం వెళ్లాలంటే ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు డబ్బులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంలో విఫలమైందని అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ ప్రకటించుకొని విద్యార్థులందరినీ కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ ఫీజు దీక్షలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫీజు దీక్షకు మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లారెడ్డి రమణ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, భరత్, జశ్వంత్, నాయకులు తిరుపతి, మహేష్, నవీన్, శివ చరణ్, అజయ్, దినకర్, ప్రసంగి, జలంధర్, అఖిల, అక్షయ, ప్రనుష తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేఖలు

**వేద న్యూస్, శాయంపేట:**

వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు లేఖలు పంపే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె వీరస్వామి ఉద్యమకారుల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ,జిల్లా అధికార ప్రతినిధి చల్లా వెంకన్న ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడి శెట్టి గణేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇరవై నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చాలా బాధాకరమని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకి స్పష్టమైన హామీ ఇచ్చి ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక ప్రత్యేక కమిటీని వేయాలి.ప్రతి ఉద్యమకారునికి రెండువందలయబై గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలి.జార?ండ్ తరహాలో ప్రతి ఒక్క ఉద్యమకారునికి నెలకి ఇరవైఐదు వేల పెన్షన్ కల్పించాలి .ఉచిత బస్సు అలాగే రైల్వే ప్రయాణం కల్పించాలి. పదివేల కోట్ల రూపాయలతో ప్రత్యేక సంక్షేమ నిధి కేటాయించాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంటల మల్లక్క వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు , శంకర్రావుసంగెం మండల అధ్యక్షులు, మాదినేని కోటి సంగెం మండల ప్రధాన కార్యదర్శి ,దామర కిషోర్ మాదిగ సంగెం మండల యం ఆర్ పి యస్ అధ్యక్షులు ,భాగ్యలక్ష్మి మహిళా కార్యదర్శి,సయ్యద్ నవీన్ అలీ మైనారిటీ కో కన్వీనర్ వరంగల్ జిల్లా ,జంపాల స్వామి కార్యదర్శి, ఎండి షేక్ ఉస్మాన్ ఆలీ వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్ ,నగేష్ తెలంగాణ ఉద్యమకారుడు ,చాపర్తి కుమార్ ఉద్యమకారుడు, కొలబైన రవీందర్ ,మహమ్మద్ బాబు మియా, చిరంజీవి ,గడ్డం అశోక్ ,వెన్నమల్ల వెంకటేష్ , ఎండి మైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అపరభగీరథుడు కేసీఆర్

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినా సిద్ధం వేణు మాట్లాడారు. సమైక్యాంధ్ర పాలనలో సాగునీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ రైతులు తెలంగాణ ను ఎడారిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ కు రిపేర్ చేయడంలేదన్నారు. కూలిపోయిందన్నా కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు నీళ్ళేట్ల ఎత్తిపోస్తున్నారు.

కేసీఆర్ పై కోపంతో రైతులను నిండా ముంచొద్దు

అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట,బెజ్జంకి మండలాల్లోని చెరువులను నింపాలి.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇక్కడి చెరువులు నింపే విధంగా అధికారులతో మాట్లాడాలాన్నారు. మేడిగడ్డ బరాజ్ లో రెండు ఫిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి పడావు పెట్టేలా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్ లో ఎత్తిపోస్తున్న కాలేశ్వరం నీళ్లను కాంగ్రెస్ నాయకులు కళ్ళు అప్పగించి చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారు. రైతులకు సాగునీళ్లు ఇవ్వడం లేదు.పంట పొలాలకు యూరియా ఇచ్చే పరిస్థితి లో ప్రభుత్వం లేదు మెడిగడ్డ నుంచి వృధాగా లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మెడిగడ్డ వద్ద కుంగిన రెండు ఫిల్లర్లకు మరమ్మతులు చేపట్టాలి. కాలేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజీ లో కుంగిన మూడు పిల్లర్లు కాదు అని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలి. మధ్యమానేరు కుడికాల్వ ద్వారా. ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి మండలంలోని చెరువులు,కుంటలు నింపాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు నరసయ్య, కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉడతల వెంకన్న, బిల్లవేని పరుశురాం, ఎండి సాదుల్, వడియాల సత్యనారాయణ రెడ్డి, బాల గౌడ్, వోల్లాల రవి, ఆకుల శ్రీనివాస్, పండుగు భాస్కర్, చిలువేరు సంతోష్ రెడ్డి,అవారు బాబు, సతీష్, బాలయ్య, అక్కరవేణి చంద్రమౌళి, బుర్ర బాలకిషన్ యాదవ్, నవీన్ ముదిరాజ్, పత్రి అంజయ్య యాదవ్, ఓరుపుల రాములు యాదవ్,కొట్టే వెంకన్న, కేశవేణి శ్రీనివాస్, కనకయ్య, బైరి బాలయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు..



# పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## – కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పి మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడా కూడా టోబాకో, మధ్యం విగ్రహాలు జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

జిల్లాలో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించేందుకు వీలుగా పోలీసు, ఎక్సైజ్ శాఖ వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష కిట్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం షాపులు మూసి వేయాలని, దీనికి సంబంధించిన ఆదేశాలను వెంటనే జారీ చేయా లని కలెక్టర్ తెలిపారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం విక్రయాలు జర్గవద్దని అన్నారు. జిల్లాల ఎక్కడ కూడా గంజాయి సాగు జర్గకుండా పక్కా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సహాయాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి కేసులలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా పిల్లలకు సిగరెట్ లిక్కర్ అమ్మకుండా చూడాలని, దీనిపై గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేయాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు.చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమా వేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డిఓ లు వెంకటేశ్వర్లు, రాధాబాయి, వ్యవసాయ శాఖ అధి కారి ఆఫజలి బేగం, డిఇఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఎక్సైజ్ ఇరిగేషన్ లేబర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకు అక్రమాలపై విచారణ చేయండి..!




**వేద న్యూస్, నల్లబెల్లి :**

ఎక్సైజ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొడుకు అక్రమాలపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని దళిత వృద్ధురాలు బస్టాండులో నిరసన కార్యక్రమం చేపట్టిన సంఘటన వరంగల్ జిల్లా మండల కేంద్రమైన నల్లబెల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు.. మహబూబాబాద్ జిల్లా గూడూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న లద్దునూరి యుగేందర్పై అతని తల్లి లద్దునూరి సూరమ్మ(70) ఆరోపణలు చేసింది. యుగేందర్, తన భార్య పరిపూర్ణతో కలిసి పెన్షన్ పేరుతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా సూరమ్మ బస్టాండ్లో నిరసన చేపట్టింది. తన హక్కులను కాపాడి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ను కోరింది. దళిత వృద్ధురాలిగా తాను అన్యాయానికి గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073